నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు

కడెం : విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు

కడెం, డిసెంబర్ 12 : నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పేర్కొన్నారు. మంగళవారం కడెంతో పాటు, పలు గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కడెంలో బీఆర్ అంబేద్కర్, ఇందిరాగాంధీ, కుమ్రంభీం విగ్రహాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేశ్, నాయకులు భూషణం, రాజేశ్వర్, జడ ఇందూర్‌నేత, పడిగెల రాజనర్సయ్య, వాజీద్, మహమూద్, పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, తక్కళ్ల సత్యనారాయణ, కన్నె శ్రీనివాస్, పాకనాటి రాజేశ్వర్, బైరి గంగారాజం, నాయకులు, తదితరులున్నారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జును మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సన్మానించారు. ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, ఈజీఎస్ ఏపీవో జయదేవ్, సిబ్బంది, తదితరులున్నారు.

నిత్యం అందుబాటులో ఉంటా..

పెంబి, డిసెంబర్ 12 : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పేర్కొన్నారు. పెంబిలో ఎమ్మెల్యే పర్యటించారు. వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమను కలువాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్లా స్వప్నిల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, గుగ్గిళ్ల భూమేశ్, తోకల మహేందర్, మల్లపల్లి స్వామి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ నాగేందర్

ఉట్నూర్, డిసెంబర్ 12 : పట్టణానికి వచ్చిన ఖానాపూర్ ఎమ్మెల్యేగా వెడ్మాబొజ్జు పటేల్‌కు ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ తన సిబ్బందితో కలిశారు. సీఐ రామకృష్ణ, ఉట్నూర్ ఎస్ఐ మనోహర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సునీల్‌లు ఉన్నారు.

కడెం : విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు

గజానంద్ మహారాజ్ సేవలో జడ్పీ చైర్మన్

ఉట్నూర్, డిసెంబర్ 12 : మహర్షి మాతంగ్ బుషి గురుశ్రీ పరహంస సద్గురు గజానంద్ మౌళి జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పల్లకీని మంగళవారం జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్ధన్ మోశారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం జాంగాం నుంచి ప్రారంభమైన పల్లకీకి ఆయన స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇక్కడి నుంచి మాతంగ్ బుషి ఆశ్రమం మాహారాష్ట్రకు ఈ పాదయాత్ర వెళ్తుందన్నారు. భక్తులతో కలిసి జడ్పీ చైర్మన్ పల్లకీ మోసి, భజనలు చేశారు. జైనూర్ మండల వైస్ ఎంపీపీ లక్ష్మణ్, ఉట్నూర్ హిందు ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు అరికెల్ల అశోక్, భక్తులు దత్తా మహారాజ్, లింగంపల్లి గంగన్న, గాదేవకర్ సంజు, దిలీప్ మహారాజ్, పోపాన్ రావు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

కడెం, డిసెంబర్ 12 : ప్రతి మూడు నెలల కోసారి నిర్వహించే మండల సమావేశాన్ని ఈ నెల బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని వారు కోరారు.

రైస్ మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలి

దస్తురాబాద్, డిసెంబర్ 12 : వరి కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ గౌడ్ సూచించారు. దేవునిగూడెం గ్రామ పంచాయతీలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీ, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వరిధాన్యం కొను గోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ పనులను వేగవం తం చేసి, మట్టి నింపే పనులను పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

విద్యార్థిని సన్మానిస్తున్న ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 12 : విద్యార్థుల్లో పట్టుదల ఉంటే ఏదైనా సాధించడం కష్టం కాదని ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి పేర్కొన్నారు. మండలంలోని ఏకలవ్య పాఠశాల, ఈఎంఆర్ఎస్ పాఠశాలలోని 6వ తరగతికి చెందిన విద్యార్థి తొడసం వెంకటలక్ష్మి నరసింహ స్వామి హైదరాబాద్‌లోని అగాఖాన్ అకాడమీ ఇంటర్ నేషనల్ పాఠశాలలో అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎంపిక కోసం నిర్వహించిన రాత పరీక్షతోపాటు రెండెంచెల ఇంటర్వ్యూలో ప్రతిభ చూపినందుకు మంగళవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఆర్సీవో గంగాధర్, ప్రిన్సిపాల్ అనిల్‌కాంబ్లే, వైస్ ప్రిన్సిపాల్ విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలను కాపాడాలి

మామడ, డిసెంబర్ 12 : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని, హరితహారంలో నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలని ఎంపీడీవో రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం లింగాపూర్‌లో పౌనికి వనం, నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నర్సరీలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలన్నారు. ఈజీఎస్ ఏపీవో శివాజీ, పంచాయతీ కార్యదర్శి నాంపెల్లి రాణి ఉన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేశ్

బాలుడి వైద్యానికి దాతల సాయం

దస్తురాబాద్ : ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్ఐ అశోక్

దస్తురాబాద్, డిసెంబర్ 12 : మండల కేంద్రానికి చెందిన సిందం మొగిలి–సునీత దంపతుల కుమారుడు నాగ చైతన్య(16) కోతులను తరిమే క్రమంలో ఇంటిపై గల ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్లకు తగిలి విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. 8వ తేదీన నమస్తే తెలంగాణలో మా కొడుకును బతికించరూ.. అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దాతలు స్పందిస్తున్నారు.

స్పందిస్తున్న దాతలు..

2014 ఎస్ఐ బ్యాచ్ ఫౌండేషన్ నుంచి రూ. 32 వేలు, కడెం మండలం అంబారిపేట గ్రామానికి చెందిన మానవసేవ–మాధవ సేవ ఫౌండేషన్ సభ్యులు రూ 5000, అలాగే మండల కేంద్రానికి చెందిన యువసేన యూత్ సభ్యులు రూ 5000, ఖానాపూర్‌కు చెందిన ఓకేఆర్ టీం సభ్యులు రూ. 5000, జీవన్ రూ. 5000, కాగా దాతలు, స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇప్పటి వరకు రూ.88, 116ల సాయాన్ని అందజేశారు. దాతలు మరింత సాయాన్ని అందించి కుమారుడిని కాపాడాలని ఆ బాలుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

అంబాలిపేటలో..

కడెం, డిసెంబర్ 12 : మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన వెల్పుల గంగన్న అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబానికి మాధవసేవే–మానవసేవా ఫౌండేషన్ గ్రూప్ ఫౌండర్ శెట్‌పెల్లి మహేందర్ ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు. సభ్యులు కుమ్మరి రమేశ్, రెంకల శ్రీనివాస్, అల్లంల పవన్, కొప్పుల రమేశ్, మల్క మధు, సిరివేణి అంజన్న, అల్లంల భూమేశ్, స్థానిక నాయకులు, తదితరులున్నారు.

వ్యవసాయ విద్యుత్ బిల్లులను చెల్లించాలి

దస్తురాబాద్, డిసెంబర్ 12 : వ్యవసాయ విద్యుత్ బిల్లులను ఈ నెల ఆఖరులోగా చెల్లించాలని వినియోగదారులను ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఏడీ కెశెట్టి శ్రీనివాస్ కోరారు. చెన్నూర్ గ్రామంలో వ్యవసాయ విద్యుత్ బిల్లులపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2200 వందల వ్యవసాయ సర్వీసులు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవసాయ సర్వీసుల రెగ్యులర్ డిమాండ్ రూ 9.8 లక్షలు, బకాయిలు రూ 12.75 లక్షలు ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల వారీగా వ్యవసాయ విద్యుత్ వినియోగదారులుందరు బాధ్యతగా తీసుకొని బిల్లులు చెల్లించాలని సూచించారు. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్‌పై ఒక్క బకాయి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఏడీఏ కెశెట్టి శ్రీనివాస్

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

దస్తురాబాద్/కడెం, డిసెంబర్ 12 : నిరుద్యోగులకు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఉట్నూర్ డైరెక్టర్ కుమురం లక్ష్మణ్ కోరారు. తమ శాఖ ఆధ్వర్యంలో పురుషులకు రిఫ్రిజిరేషన్/ఏసీ రిపేరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలని, 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఆసక్తి ఉన్న పురుషులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, 4 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో వచ్చే నెల జనవరి 12 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో 30 రోజుల పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9949412159,8096093085, 8985633226, 9441530494, 8731293114 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, డిసెంబర్ 12 : ఐటీడీఏ పరిదిలోని ఎంపిక చేయబడిన 262 కళాశాలలో ఉన్నత విద్య చదువుతున్న గిరిజన అభ్యర్థులు నేషనల్ స్కాలర్‌షిప్ కోసం https://scholarships.gov.in/ వెబ్‌సైట్‌లో ఈనెల 31లోగా ధరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దిలీప్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల వయస్సు 2023 జూలై 1 నాటికి 36 సంవత్సరాలు మించవద్దని తెలిపారు. దీనికి ఎలాంటి ఆదాయ పరిమితిలేదని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు hptt//tribal.nic.in/download/guidelines/top వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

దేవునిగూడెంలో గ్రామసభ

దస్తురాబాద్, డిసెంబర్ 12 : మండలంలోని దేవునిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ ముష్కే అంజన్న అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో జరిగిన అభివృద్ధి, ఆదాయ వ్యయాలు, తదితర వాటిపై చర్చించామని సర్పంచ్ తెలిపారు. ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీవోఏ శైలజ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.